www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

బుధవారం 21, ఆగస్టు 2024 పేజీలు : 2



# ప్రభుత్వ ఆస్తుల సంరక్షణకు పటిష్ట చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలి
- ప్రభుత్వ ఆక్రమణల పై ఫిర్యాదులను నేరుగా ఈమెయిల్ లేదా ఫోన్ ద్వారా అందించాలి
- ప్రభుత్వ ఆస్తుల సంరక్షణ పై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్

2లో..

జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఆస్తుల సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత కలెక్టరేట్ లో ప్రభుత్వ ఆస్తుల సంరక్షణకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ లతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి జిల్లాలోని ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, చెరువు శిఖం భూములు మొదలగు ఆస్తులు ఆక్రమణలకు గురి కాకుండా సంరక్షించడానికి జిల్లా కలెక్టర్ చైర్మన్ గా లిజిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీలి ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ భూములు, చెరువులు, శిఖం భూములు, కుంటలను ఆక్రమణల నుంచి సంరక్షించేందుకు జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ పని చేస్తుందని, ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించుకొని ప్రస్తుతం ఏదైనా నిర్మాణాలు జరుగుతూ ఉంటే వాటిని తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని శాఖలకు సంబంధించిన ప్రభుత్వ ఆస్తులను పూర్తిస్థాయిలో సంరక్షించాల్సిన బాధ్యత మన పై ఉంటుందని , జిల్లాలోని ప్రభుత్వ ఆస్తులలో వెంటనే బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని చెరువులు కుంటలు నీటి వనరుల ఎఫ్.టీ.ఎల్, బఫర్ జోన్లను నిర్దేశించి వాటిలో ఎలాంటి నిర్మాణాలు జరక్కుండా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సోషల్ మీడియా , ఇతర మాధ్యమాల ద్వారా ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణల పై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటికప్పుడు పరిశీలించాలని, అక్రమ నిర్మాణాలు ఆక్రమణలపై ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు సకాలంలో స్పందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

- పెద్దపల్లి, ప్రతినిధి అక్షరం న్యూస్



## శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

- త్వరలో సిబ్బంది కొరతను అదిగమిస్తాం
- తెలంగాణ లో మావోయిస్టులు లేరు, ఇతర రాష్ట్రాలకు పారిపోయారు
- గంజాయి, డ్రగ్స్,సరఫరా పై డేగ కన్ను
- ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
- సైబర్ నేరాల పట్ల తస్మాత్ జాగ్రత్త
- కరీంనగర్, సిరిసిల్ల , జగిత్యాల జిల్లాల పోలీస్ అధికారులతో "డిజిపి " రివ్యూ
- మీడియా సమావేశంలో తెలంగాణ డిజిపి జితేందర్

**కరీంనగర్/బ్యూరో / (అక్షరం న్యూస్):** తెలంగాణ లో శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజలు క్షేమమే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ వ్యవస్థ ముందుకు సాగుతుందని రాష్ట్ర డిజిపి జితేందర్ అన్నారు. కరీంనగర్ కమిషనరేట్ కు మంగళవారం రాష్ట్ర డీజీపీ డా. జితేందర్ వచ్చారు. కరీంనగర్, సిరిసిల్ల , జగిత్యాల పోలీస్ అధికారులతో డిజిపి రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిపీ మాట్లాడుతూ ప్రజల క్షేమమే పోలీస్ లక్ష్యమంటూ ముందుకు సాగుతున్నామన్నారు . ట్రాఫిక్ నియంత్రణకై తగు చర్యలు తీసుకుంటూనే,అక్రమ ఇసుక రవాణా, సైబర్ నేరాలు, డ్రగ్స్ కంట్రోల్ గంజాయి అక్రమ రవాణా, సరఫరాపై డేగ కన్నేసి నట్లు తెలిపారు. అక్రమ భూ కబ్జా దందా అరికట్టడంలో

మిగతా2 లో..



# పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలి
- గ్రామాలలో ఎక్కడ డార్క్ ఏరియా ఉండకుండా వీధి లైట్లు ఏర్పాటు
- ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలను అందించాలి
- పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా, మొక్కల పెంపకం, వైరల్ జ్వరాల నివారణ తదితర అంశాల పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**సుల్తానాబాద్, అక్షరం న్యూస్ :** మండలంలోని ప్రతి గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ ఎంపిడిఓ కార్యాలయంలో పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా, మొక్కల పెంపకం, వైరల్ జ్వరాల నివారణ తదితర అంశాల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. గ్రామాలలో జరుగుతున్న పారిశుధ్యం, వన మహోత్సవం కార్యక్రమం, పాఠశాల విద్య, విద్యుత్ సరఫరా త్రాగునీటి సరఫరా వైరల్ జ్వరాలు తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి గ్రామాలలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, వర్షాకాలంలో నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు అధికమై వైరల్ జ్వరాలు అధికంగా వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. డెంగ్యూ కేసులు గుర్తించిన పరిసర ప్రాంతాలలో ఫీవర్ సర్వే కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామంలో సరఫరా చేసే త్రాగునీటి నాణ్యతను పక్కాగా పరీక్షించాలని అన్నారు. ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామాలలో ఎక్కడ డార్క్ ఏరియా ఉండటానికి వీలులేదని, అవసరమైన చోట వెంటనే వీధి దీపాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. గ్రామంలో వనమహోత్సవం కింద నాటిన మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం సుల్తానాబాద్ లోని 30 పడకల ఆసుపత్రి సందర్శించిన కలెక్టర్, రోగులకు అందుతున్న వివిధ వైద్య సేవల పై అధికారులతో సమీక్షించారు. సుల్తానాబాద్ ఆసుపత్రిలోకి

మిగతా2 లో..

## అర్హులైన ప్రతీ రైతుకు రుణమాఫీ చేసి తీరుతాం

- ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం
- రైతులు ప్రతిపక్షాల అసత్య ప్రచారాలు నమ్మొద్దు
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

**పెద్దపల్లి టౌన్ అక్షరం న్యూస్ :** అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేసి తీరుతామని ప్రతిపక్షాల అసత్య ప్రచారాలు రైతులు నమ్మొద్దు అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నామని

మిగతా2 లో..



## రుణమాఫీ ఫలాలు రైతులకు చేరేలా

# పటిష్ట చర్యలు



**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- మూడు విడతల్లో 51వేల 393 మంది రైతులకు 378 కోట్ల రుణమాఫీ**

**- రుణమాఫీ పై ఫిర్యాదులను వ్యవసాయ విస్తరణ అధికారికి సమర్పించాలి**

**- రైతు రుణమాఫీ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు -20 అక్షరం న్యూస్:** ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ పథకం ఫలాలు సంబంధిత లబ్ధిదారులైన రైతులకు చేరే విధంగా బ్యాంకర్లు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు.

మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రైతు రుణమాఫీ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీలి మాట్లాడుతూ, 2 లక్షల రుణమాఫీలో భాగంగా ప్రభుత్వం 3 విడుతలలో 2 లక్షల వరకు రుణాలు ఉన్న రైతుల రుణాలను మాఫీ చేస్తూ నిధులు విడుదల చేశాయని, మన పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 51వేల 393 మంది రైతులకు 378 కోట్ల రుణమాఫీ జరిగిందని అన్నారు.

ప్రభుత్వ రైతుల రుణాలు మాఫీ చేస్తూ నిధులు విడుదల చేసినందున రుణమాఫీ ఫలాలు సదరు రైతులకు చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రుణమాఫీ లబ్ధిదారులకు సంబంధించిన రుణాలు పూర్తి స్థాయిలో రెన్యూవల్ చేయాలని, ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

బ్యాంకుల్లో రుణమాఫీ రైతుల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. రుణమాఫీ సంబంధించి మండలంలో ఏర్పాటు చేసిన ఫిర్యాదు కేంద్రాల ద్వారా రైతుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఆధార్ కార్డ్ తప్పుగా ప్రచురణ కావడం, రైతుల వివరాలు సరిగ్గా లేకపోవడం, ఆధార్ కార్డు పేరు, రుణ ఖాతా లలోని పేరు వేర్వేరుగా ఉండటం, కుటుంబ సభ్యుల నిర్ధారణ, కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగస్తులు , సర్వీస్ పెన్షన్ పొందుతున్న వారు ఉండటం, పట్టా పాస్ పుస్తకం లేని ఖాతాలు మొదలైన వివిధ సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కాని రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నివేదిక రూపొందించి సదరు రైతులకు కూడా రుణమాఫీ పథకం అమలయ్యేలా చూడాలని కలెక్టర్ సూచించారు. రుణమాఫీ పథకం కింద ఇప్పటి వరకు లబ్ధి చెందని రైతులు తమ ఫిర్యాదులు, సందేహాలను రైతు వేదిక లోని వ్యవసాయ విస్తరణ అధికారికి సమర్పించాలని అన్నారు. ప్రతి రైతు దరఖాస్తు పరిశీలించి అర్హులందరికీ రుణమాఫీ వర్తింప చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 2 లక్షల కంటే ఎక్కువ రుణం ఉన్న రైతులు, అధికంగా ఉన్న రుణాన్ని చెల్లించి, ఆ చెల్లింపు పత్రం వివరాలు అందజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్ ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)



అన్నీ రాష్ట్రాల్లో కంటే ముందున్నామన్నారు. ట్రాఫిక్ పెరిగిపోతున్నందున నియంత్రించేందుకుగాను అనేక చర్యలు చేపడుతున్నామన్నారు . రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్ , నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలను పట్టుకోవడంపై స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తూ ప్రతీ వాహనదారు ట్రాఫిక్ రూల్స్ ని ఖచ్చితంగా పాటించేలా అనేక చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఇతర ప్రాంతాల నుండి డ్రగ్స్ సరఫరా అవుతున్నట్లు వస్తున్నా సమాచారం మేరకు పోలీస్ వ్యవస్థ అలర్ట్ అయిందన్నారు . త్వరలో సిబ్బంది కొరత ను పూర్తిగా అధిగమిస్తామని అన్నారు. కొందరు ట్రైనింగ్ లో ఉన్నారని తెలిపారు. ఎప్పటికప్పుడు




డ్రగ్స్ సరఫరా పై ఆరా తీస్తున్నామన్నారు . ఎక్కడి నుండి వస్తుంది?.. ఎవరి ధ్వారా వస్తుంది ఆరా తీస్తున్నామన్నారు .వారి కదలికలపై కన్నేసి పెట్టాం. ఎవరిని వదిలి పెట్టేది లేదన్నారు. ఈ మధ్య కాలంలో అక్కడక్కడా గంజాయి గుట్టుగా సరఫరా అవుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. అయితే ప్రత్యేక నివారణ చర్యలు తీసుకుంటున్నామన్నారు. గంజాయి సరఫరా చేసే వారి కదలికలు ఆరా తీస్తున్నాం. తెలంగాణ లో గంజాయి ఉత్పత్తి లేదు. ఇతర ప్రాంతాల నుండి సరఫరా అవుతుందన్నారు. అక్రమ భూ కబ్జా దారులపై చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ రేంజ్ ఐజీ చంద్ర శేఖర్, కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి, జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్, రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్, పోలీస్ అధికారి శేషాద్రినీరెడ్డి, ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ

(మొదటి పేజీ తరువాయి)



వస్తున్న వైరల్ జ్వరాల కేసులు, వారికి అందిస్తున్న చికిత్స వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. సుల్తానాబాద్ పరిధిలోని వైద్య అధికారులు ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సుల్తానాబాద్ మండల ప్రత్యేక అధికారి జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ రమాదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్తుల సంరక్షణకు పటిష్ట చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణల పై ఎవరైనా నేరుగా dropeddapalli@gmail.com మెయిల్ ఐడీ లేదా ఫోన్ నెంబర్ 9491479020 నందు ఫిర్యాదు నమోదు చేయాలని, వెంటనే అధికారులు స్పందించి సదరు అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ ఆస్తులను సంరక్షిస్తామని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.చేతన,పెద్దపల్లి ఆర్డీవో బి.గంగయ్య ,మంథని ఆర్డిఓ, వి.హనీమా నాయక్ ,జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి కే.శ్రీనివాస్, సహాయ సంచాలకులు సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, కలెక్టరేట్ ఈ విభాగం సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ రైతుకు రుణమాఫీ చేసి తీరుతాం

(మొదటి పేజీ తరువాయి)



రూ.2 లక్షలు రుణమాఫీ దేశ చరిత్రలో ఇదే మొదటిసారి అని అన్నారు బ్యాంకుల్లో చిన్న చిన్న పొరపాట్లు సాంకేతిక కారణాలతో ఇంకా కొంతమందికి రుణమాఫీ కాలేదని తమ ప్రభుత్వం అర్హులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేసి తీరుతుందని భరోసా ఇచ్చారు రుణమాఫీ కానివారి కోసం రైతు వేదుకల్లో హెల్ప్ లైన్ ఏర్పాటు చేశామని ఈనెలాఖరు వరకు ఫిర్యాదులు స్వీకరిస్తామని వాటిని పరిశీలించి అర్హులైన రైతులకు రుణమాఫీ వర్తింపజేస్తామన్నారు బ్యాంకుల్లో తలెత్తిన సమస్యలను సరి చేస్తూ అర్హులైన రైతులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు రుణమాఫీతో కాంగ్రెస్ కు పెరుగుతున్న ఆదరణను ఓర్వలేక ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు బీఆర్ఎస్ హయాంలో 4 విడతల్లో చేసినా అరకొర రుణమాఫీ బ్యాంకుల్లో వడ్డీలకే సరిపోలేదన్నారు బీఆర్ఎస్ బీజేపీ బూటకపు మాటలు రైతులు నమ్మొద్దని సూచించారు గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పాతాళంలోకి పడవేసిందని విమర్శించారు బీఆర్ఎస్ నేతలు కొన్నిచోట్ల రైతుల ముసుగులో రుణమాఫీ పట్ల ఆందోళనలకు పాల్పడుతున్నారని వారికి రైతులే తగిన బుద్ధి చెప్తారని పేర్కొన్నారు రుణమాఫీపై తోడు దొంగలైన కేటీఆర్ హరీష్ రావులు అబద్దాలతో పోటీపడి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతుల ప్రాణాలను బలి తీసుకుందని విమర్శించారు బిజెపి పార్టీ అధికారంలో ఉన్న ఏ ఒక్క రాష్ట్రంలో కూడా రుణమాఫీ చేయలేదన్నారు పెద్దపల్లి నియోజకవర్గంలో ఇప్పటివరకు 27,471 మంది రైతులకు రూ.192.95 కోట్లు రుణమాఫీ జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో అన్నయ్య గౌడ్ సారయ్య గౌడ్ నూగిల్ల మల్లయ్య మస్రత్ అక్బర్ అలీ భూతగడ్డ సంపత్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు